


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 326 గురువారం 21-11-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

# రుణమాఫీపై చర్చ చేద్దామా..

- నీవెంత అభివృద్ధి చేశావో..నేనెంత చేశానో చర్చిద్దాం - వేములవాడ రాజన్ననూ మోసం చేసిన కెసిఆర్
- పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే నొప్పెందుకు - స్థానిక ఎన్నికల్లో మీ సంగతి మరోమారు చూస్తాం
- కెటిఆర్ ఎందాక ఎగురుతాడో చూస్తా - రంగనాయక్ సాగర్ భూముల్లో హరీష్ రావు ఫామ్‌హౌజ్
- అందిరి లెక్కలు తీస్తున్నాం...అవినీతికి పాల్పడ్డవారి భరతం పడతాం - వేములవాడ విజయోత్సవ సభలో సిఎం రేవంత్ విమర్శలు



**తొలి సమయం, వేములవాడ,నవంబర్20:** ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం అంటూ సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణను దోచుకున్న కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ మాట్లాడారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళ్లు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమీక్షిస్తారని సీఎం చెప్పారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్. పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుంది. పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. బండి సంజయ్‌ను రెండుసార్లు పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ, కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లిగవ్వ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు.

కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా?అంతకు ముందు 3 సార్లు భారాస ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రం కూడా అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 50వేల ఉద్యోగాలు ఇవ్వలేదు. 50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా ఎల్బీ స్టేడియం వేదికగా క్షమాపణ చెబుతానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే భారాస నేతలు తట్టుకోలేక పోతున్నారు. ఈ ఏడాది తెలంగాణలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారు.. అది మా గొప్పతనం కాదా? రూ.1.83 లక్షల కోట్లు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఖర్చు పెట్టారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. భూసేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నారు. భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి.. అన్ని లెక్కలు తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళ్తున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్ అని హెచ్చరించారు. కేటీఆర్ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు. నా నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించలేదు. సేకరిస్తానన్నది 4 గ్రామాల్లో 1100 ఎకరాలు మాత్రమేనని అన్నారు. పరిశ్రమలు వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నాం. భూసేకరణకు అధికారులు వస్తే దాడి చేస్తారా? భూ సేకరణ చేయడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? పరిశ్రమలు తెచ్చి మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకూడదా? భారాస అధికారంలో ఉన్నప్పుడు భూములు సేకరించలేదా? అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ జరగాల్సిందే. అభివృద్ధి కోసం ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే. భూమి కోల్పోతున్న వారికి మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం.

చివరిగా చంద్రశేఖర్‌రావుకి ఒకటే చెబుతున్నా.. అసెంబ్లీకి రా.. సామి. 80వేల పుస్తకాలు ఏం చదివినవో మాట్లాడుదాం. ఒక్కసారి రా.. సామి.. వస్తే రోజంతా చర్చ చేద్దాం. అన్ని లెక్కలు తేలుద్దాం అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,పొంగులేటి, కొండా సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడాం

### కాంగ్రెస్ పాలనలో అనాథలుగా మారారు : మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబర్ 20:** కేసీఆర్ హయాంలో అటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను, ఇటు గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని నాణ్యతో కూడిన భోజనాన్ని అందించామనాని తెలిపారు. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించా రు. విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసం`మైన పోషకాహారాన్ని కూడా అందించలేకపోతున్న పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యతతో కూడిన భోజనం అందడం లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం అధ్వాన్నంగా అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉడకని అన్నం, నీళ్ల చారు, నాణ్యత లేని పప్పును అందిస్తున్నారని తెలిపారు. వారానికి మూడుసార్లు ఇచ్చే గుడ్డు కూడా మాయమైందని గుర్తు చేశారు. విద్యార్థులకు గుడ్ల పంపిణీ ఏడాదిగా నిలిచిపోయిందని, బిల్లులు రాక నిర్వాహకులు అవస్థలు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజన కార్మికులకు 11 నెలలుగా జీతాల్లేవు. ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు అని చెప్పారు. పేద విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎలాగూ విద్యాశాఖను పట్టించుకోడు కాబట్టి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మహాయుతిదే మహారాష్ట్ర?

**బీజేపీ కూటమికే విజయావకాశాలు ఎక్కువ**

**ఝార?ండ్‌లోనూ ఎన్డీయేకే చాన్స్!.. పలు ఎగ్జిట్‌పోల్స్‌లో వెల్లడి**

**మహారాష్ట్రలో 58.22% పోలింగ్.. ఝార?ండ్ 67.59%.. ఎల్లుండి ఫలితాలు**



**న్యూఢిల్లీ, నవంబరు 20:** దేశంలో అధికార, ప్రతిపక్ష కూటములు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించిన 'మహా' యుద్ధానికి తెరపడింది. మహారాష్ట్రతోపాటు ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు ఈవీఎంల్లో నిక్షిప్తం చేసిన తీర్పు శనివారం వెలువడనుంది. ఏ రాష్ట్రంలో అధికార పీఠం ఎవరిదో శనివారం మధ్యాహ్నానికే తేలిపోనుంది!! అయితే.. మరాఠా గడ్డపై బీజేపీకి అత్యధిక అసెంబ్లీ సీట్లు దక్కనున్నాయని, అక్కడ అధికార పీఠం మహాయుతి కూటమికే దక్కుతుందని.. కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ కూటమికి భంగపాటు తప్పదని.. అటు గనుల గడ్డ ఝార?ండ్‌లోనూ ఎన్డీయే కూటమిదే గెలుపని అత్యధిక సర్వే సంస్థల ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడైంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ నియోజకవర్గాలకు ఒకేసారి పోలింగ్ జరగ్గా.. 81 స్థానాలున్న ఝార?ండ్‌లో నవంబరు 13న 43 స్థానాలకు, రెండో దశలో భాగంగా 38 స్థానాలకు బుధవారం పోలింగ్ జరిగింది.

## త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

### భట్టి విక్రమార్క



**తొలి సమయం,** యాదాద్రి: కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్రంలో అతి త్వరలో తీసుకువస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇవాళ(ఆదివారం) పవర్ ప్లాంట్ రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిబంధనలను అనుసరించి గ్రీన్ ఎనర్జీని అందించేందుకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, పవన విద్యుత్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం గడ్డిపల్లిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ముందు చెప్పినట్లే 2025మే నాటికి వైటీపీఎస్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభిస్తామని తెలిపారు. 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని గ్రిడ్డుకు అనుసంధానం చేస్తామని అన్నారు. తెలంగాణవ్యాప్తంగా గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని చెప్పారు. అధికారిక అంచనాల ప్రకారం 2028-29 నాటికి 24,488 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. 2034-38 నాటికి 35,800 మెగావాట్ల విద్యుత్ రాష్ట్రానికి అవసరం ఉంటుందని అన్నారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు 20000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ పాలసీ కోసం విద్యుత్ రంగంలో అపార అనుభవం ఉన్న నిష్ణాతులను, అనుభవజ్ఞుల సలహాలతో ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. శాసనసభలో చర్చలు జరిపి అందరి సహకారంతో ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. త్వరలో రాష్ట్రంలోకి బహుళ జాతి సంస్థలు పెద్ద ఎత్తున తరలి రాబోతున్నాయని తెలిపారు.వాటికి అనుగుణంగా విద్యుత్ అందించేందుకు ముందస్తు ప్రణాళికతో ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం..**

"పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు సంక్షేమ విద్యార్థుల మెస్ చార్జీలకు ఒక్క రూపాయి పెంచలేదు. బడుగు బలహీన వర్గాల కోసమే తెలంగాణ తెచ్చుకున్నాం. పదేళ్లు కేసీఆర్ ప్రభుత్వం ఎస్ఎల్బీసీ సొరంగంలో ఒక్క కిలోమీటర్ కూడా పనులు చేయలేదు.. 20 నెలల్లో మా ప్రభుత్వంలో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం. భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నాం. మన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో వసతులు కల్పిస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం గత ఏడాది రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ. 70 కోట్లు కేటాయించింది.. కానీ మా ప్రభుత్వం ఒకే ఏడాది రూ.5 వేల కోట్లు కేటాయించి నిరుపేద పిల్లలపై మాకున్న చిత్తశుద్ధిని చాటాం. అద్భుతమైన తెలంగాణను ఆవిష్కరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రిమండలి రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నాం. ఈ రాష్ట్ర సంపద ప్రజలకు ఉపయోగపడాలి కానీ పాలకులు పంచుకోవడానికి కాదు" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## మోదీకి సాధ్యం కాని పని.. మేం చేసి చూపిస్తున్నాం!


### తెలంగాణలో మరో 3 వారాల్లో కులగణన పూర్తి: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు 20:** ప్రధాని మోదీ గత మూడేళ్లలో చేయలేని కులగణనను తెలంగాణలోని తమ ప్రభుత్వం మరో మూడు వారాల్లో పూర్తి చేయనుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. 'తెలంగాణలో మా ప్రభుత్వం ఇప్పటికే 70 శాతానికిపైగా కులగణనను పూర్తి చేసింది. విధానాల రూపకల్పనలో, సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయటంలో ఆ సమాచారాన్ని వినియోగిస్తాం' అని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎక్స్‌లో రాహుల్ హిందీలో ఓ పోస్ట్ పెట్టారు. వచ్చే కొన్ని దశాబ్దాల కాలంలో సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రచించటానికి అవసరమైన అత్యంత ముఖ్యమైన చర్యల్లో కులగణన మొట్టమొదటిదని రాహుల్ స్పష్టం చేశారు. అందువల్లే దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన జరగాలని తాను పదేపదే డిమాండ్ చేస్తున్నానన్నారు. 'తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి దారి చూపింది. జాతీయస్థాయిలోనూ కులగణన జరిగేలా చర్యలు తీసుకుంటాం' అని రాహుల్ పేర్కొన్నారు.

## ఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్

**న్యూఢిల్లీ, నవంబరు 20:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కాలుష్య తీవ్రతను తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో 50 శాతం మందికి వర్క్ ఫ్రం హోమ్ ప్రకటించింది. అలాగే, ప్రభుత్వ కార్యాలయాల పని వేళల్లోనూ మార్పులు చేసింది. ఫిబ్రవరి 28 వరకు ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయాలు ఉదయం ఎనిమిదన్నర నుంచి సాయంత్రం ఐదు గంటల దాకా పని చేస్తాయని, ఢిల్లీ ప్రభుత్వ కార్యాలయాలు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరున్నర దాకా పని చేస్తాయని వెల్లడించింది.



# ఈనెల 24 న ఖమ్మంలో జరిగే యాదవ వన సమారాధన కార్యక్రమం ను జయప్రదం చేయండి

**ప్రచార జాత వాహన ప్రారంభం కార్యక్రమంలో జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 20 :** ఈనెల 24 ఆదివారం చెరుకూరు గార్డెన్స్ ఖమ్మంలో యాదవ్ వన సమారాధన కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. యాదవ వన సమారాధన కార్యక్రమం ను గ్రామాలలో, పట్టణాలలో ప్రచారం చేయుట కొరకు, యాదవులను చైతన్యం చేసి ఆహ్వానించడం కొరకుబుధవారం నాడు ఖమ్మంలో



ప్రచార ఆటోలు, జీపులను ప్రారంభించడం జరిగింది.అన్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఉన్నత, పేద వర్గాలు అనే తేడా లేకుండా ప్రతి యాదవ కుటుంబం మేమంతా యాదవులం అనే సంకల్పంతో సహపంక్తి భోజనం చేయడమే కార్తీక మాసం యాదవ వనభోజన ప్రధాన ఉద్దేశమని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ, మరియు జిల్లా, రాష్ట్ర, జాతీయ అఖిలభారత యాదవ మహాసభ నాయకులుపాల్గొంటారని, కావున రాజకీయాలకతీతంగా, వర్గాలకతీతంగా ప్రతి యాదవ కుటుంబం పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో... చేతులు నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, తెల్లబోయిన రమణ కనక బండి విజయలక్ష్మి, పొదిల భూపతి, బండారు ప్రభాకర్, నన్నే బోయిన పద్మ,రాగం ప్రభాకర్, కన్నెబోయిన రవి, మేడుదుల మల్లేష్ ఫంకు మురళి మరియు తదితరులు పాల్గొన్నారు

# పరకాలలో జన్మించిన కాషాయపు వీరుడు

**-చిన్నప్పటి నుంచే గుండెల్లో దేశభక్తి**

**-జాతీయ భావాలు కలిగిన నేతగా ప్రజల్లో గుర్తింపు**

**-యువకులకు, విద్యార్థులకు ప్రేరణగా దేవునూరి మేఘనాథ్**

**-ఏబీవీపీ, హిందూవాహిని స్వయం సేవక్ సంఘ్ లలో పూర్తి సమయ కార్యకర్తగా విశేష సేవలు**

**-ఉగ్రవాదులు, తీవ్రవాదులు అంతమొందించేందుకు కుట్రలు..అయినా మొక్కవోని ధైర్యంతో ముందడుగు**

**- బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షుడి రేసులో మేఘనాథ్**

**-సంఘ్ పరివార్ దృష్టి మేఘనాథ్ వైపేనా..?**



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి 20:** చిన్నతనం నుండే గుండెల్లో దేశభక్తిని అలవర్చుకుని..జాతీయ భావాలు కలిగిన విద్యార్థి నేతగా గుర్తింపు పొంది..ఎంతో మంది యువకులకు విద్యార్థులకు ప్రేరణగా నిలిచి..వారి గుండెల్లో దేశభక్తితో కూడిన జాతీయ భావాలు గూడు కట్టుకునేలా కార్యోన్ముకుల్ని చేసి, ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన దేవునూరి మేఘనాథ్ ఏబీవీపీ, హిందూ వాహిని, స్వయంసేవక్ సంఘ్ లలో పూర్తి సమయ కార్యకర్తగా పనిచేసి, విశేష సేవలందించి..ఉమ్మడి ఓరుగల్లు జిల్లాలోని పరకాల ప్రాంతాన్ని బిజెపి అడ్డాగా మార్చిన ఈ కాషాయపు వీరుడు..బిజెపి నేత దేవునూరి మేఘనాథ్ గురించి బిజెపి జిల్లా నాయకులు విలేకరులతో వారి మనోగతాన్ని పంచుకున్నారు. పరకాల పట్టణంలోని దేవునూరి జ్యోతి-చంద్రయ్య దంపతులకు ఐదుగురు సంతానం కాగా అందులో ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు కలరు. అందులో చిన్న కుమారుడిగా.4వ సంతానంగా జన్మించిన మేఘనాథ్ విద్యాభ్యాసం 1నుంచి తొమ్మిదవ తరగతి వరకు చైతన్య స్కూల్ పరకాలలో, 10వ తరగతి శిశు మందిర్ పరకాలలో, ఇంటర్ ఎస్వీ జూనియర్ కాలేజీ పరకాలలో, డిగ్రీ ఎంఆర్ రెడ్డి కాలేజీ పరకాలలో ఉన్నత విద్యనభ్యసించారు. విద్యార్థి దశలోనే జాతీయ పునర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏబీవీపీలో సభ్యత్వం పొంది..విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూనే..జాతి విచ్ఛిన్నం కోసం పనిచేస్తున్న కమ్యూనిస్టు భావజాలం కలిగిన ఆర్ ఎస్ యు, ఎస్ఎఫ్ఐ, నాటి పీపుల్స్ వార్, నేటి మావోయిస్టు పార్టీ లాంటి తీవ్రవాదులు చేస్తున్న అరాచకాలను ఎండగడుతూ..ప్రజా నాయకునిగా ఎదగడంలో మేఘనాథ్ సఫలీకృతుడయ్యాడు. అలాగే దేశంలో ఉగ్రవాదుల అరాచకాలు, బాంబు పేలుళ్ల వంటి అఘాయిత్యాలకు పాల్పడుతూ..దేశంలో అలజడులు సృష్టించేందుకు కుట్ర పన్నుతున్న క్రమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా..అప్పటి ప్రభుత్వాలు రాజకీయ ప్రత్యర్థులు ఇస్లామిక్ తీవ్రవాది మరియు క్రైస్తవ పాస్టర్ హత్య కేసుల్లో ఇరికించిన కానీ వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ దేశంపై తనకున్న అపారమైన దేశభక్తిని చాటుకున్నాడు. ఈ క్రమంలో నక్సలైట్లు, ఉగ్రవాదులు దేవునూరి మేఘనాథ్ ను ఎలాగైనా తుద ముట్టించాలని పన్నాగం పన్నిన..దేశం కోసం, దేశ సమైక్యత కోసం తన ప్రాణాలను ఏమాత్రం లెక్కచేయని మేఘనాథ్ ను ప్రజలు కళ్ళల్లో పెట్టుకుని కాపాడుకున్నారు. ఈ తరుణంలో తనను తుద ముట్టించేందుకు వచ్చిన నక్సలైట్లు, ఉగ్రవాదులకు మేఘనాథ్ ఆచూకీ దొరకపోవడంతో 1999 సంవత్సరంలో నాటి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గోడిశాల అరవింద్ కుమార్ గౌడ్, ఆ తర్వాత బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సౌందరయ్యను నరహంతకపు నక్సలైట్లు తుపాకీ తూటాలతో కాల్చి చంపారు. అయినప్పటికీ తనను టార్గెట్ చేసిన నక్సలైట్లు, ఉగ్రవాదులు దేవునూరి మేఘనాథ్ ను అనేక మార్లు ఆటాక్ చేసిన మొక్కవోని ధైర్యంతో దేశభక్తి భావజాలంతో..దేశమే తన ప్రాణంగా ముందుకు సాగాడు. ఈ క్రమంలో 2014లో తన సతీమణి దేవునూరి రమ్యకృష్ణను బిజెపి పార్టీ నుంచి కౌన్సిలర్ గా గెలిపించుకొని..పరకాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా పదవి బాధ్యతలను చేపట్టడంలో క్రియాశీలక పాత్ర పోషించాడు. అదేవిధంగా 2020 సంవత్సరంలో కూడా దేవునూరి మేఘనాథ్ సతీమణి రమ్యకృష్ణను తిరిగి పరకాల మున్సిపాలిటీ కౌన్సిలర్ గా గెలుపొందించి..బిజెపి సత్తాను చూపించాడు. అలాగే దేవునూరి మేఘనాథ్ బిజెపి యువమోర్చ పరకాల మండల అధ్యక్షుడిగా, నియోజకవర్గ ఇన్చార్జిగా, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా, రాష్ట్ర కార్యదర్శిగా, బిజెపి పార్టీ పార్లమెంటరీ జాయింట్ కన్వీనర్ గా, ప్రస్తుతం బిజెపి పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ ఇన్చార్జిగా పార్టీకి విశేష సేవలందిస్తున్నారు. కారు చీకట్ల కాంతిరేఖ- బిజెపి మార్కరేఖ..సూర్యచంద్రులున్నంతవరకు..సుందర కాశ్మీరం అందాల భారత్ లోనే ఉంటుంది..ఈ దేశంలో ఉండాలంటే-వందేమాతరం పాడాల్సిందే అనే జాతీయ భావాలు కలిగిన నినాదాలతో యువతను, విద్యార్థులను జాగృతం చేస్తూ..బిజెపి పార్టీ ఎదుగుదలకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా..కనిపించని శత్రువుతో పోరాడుతూ..క్రమశిక్షణకు మారుపేరుగా..పార్టీకి విధేయుడిగా పనిచేస్తున్న దేవునూరి మేఘనాథ్ పార్టీలోని ముఖ్య నాయకుల సూచన మేరకు భారతీయ జనతా పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా బరిలో నిలుస్తున్నట్లు సమాచారం. చిన్నప్పటి నుంచే సంఘ్ భావజాలం కలిగిన దేవునూరి మేఘనాథ్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడిని చేసినట్లయితే బిజెపి బలోపేతమే కాకుండా..ప్రధాని నరేంద్రుడి ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే అవకాశం ఉంటుందని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా సంఘ్ పరివార్ కూడా మేఘనాథ్ వైపై మొగ్గు చూపుతున్నట్లు తెలియ వచ్చింది.

ఎర్రబెల్లి పై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే

# యశస్విని ఝాన్సీ రెడ్డి

**రాష్ట్రం లో కెసిఆర్ చేసిన పాపాలని ఒక్కొక్కటిగా కడిగేస్తున్నాం..**

**-కన్నతల్లి లాంటి తెలుగుదేశం పార్టీని కాలగర్భంలో కలిపిన నీచ చరిత్ర ఎర్రబెల్లిది**

**- ప్రజలు బండకేసి కొట్టిన బుద్ధి రాని ఎర్రబెల్లి**

**-తుపాకి రామున్ని తలపించిన కేసీఆర్.**

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**



తొలి సమయం తొర్రూర్ నవంబర్ 20: పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టూరిజం శాఖ మాత్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు తో కలిసి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా లిఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. సోనియా రాహుల్ గాంధీ ఆశీస్సులతోనే ప్రియతమ నాయకులు శ్రీ రేవంత్ రెడ్డి సీఎం అయ్యారుఅన్నారు మంత్రివర్గ విస్తరణ పై మాట్లాడే అర్హత ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదు అన్నారు , తెలంగాణ కోసం పోరాడని ఉద్యమ ద్రోహులే మీ మంత్రివర్గంలో పనిచేశారు అన్నారు.అన్ని సామాజిక వర్గాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రివర్గంలో ప్రాధాన్యతనిచ్చింది అన్నారు. 15 ఏళ్లుగా ప్రజలను పిప్పి చేసిన రాక్షసుడిని పాలకుర్తి ప్రజలు పాతర వేశారు అన్నారు. ఏడుసార్లు గెలిచిన నీకు కేసీఆర్ కాళ్ళు పట్టుకుంటుంటేనే మంత్రి పదవి ఇచ్చారని,కన్నతల్లి లాంటి తెలుగుదేశం పార్టీని నామరూపాలు లేకుండా కాలగర్భంలో కలిపిన చరిత్ర ఎర్రబెల్లిదని నిప్పులు చెరిగారు.తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తిన జరుగుతున్న సమయంలో పాలకుర్తిలో సభ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులను పోలీసులతో కొట్టించిన నీచ చరిత్ర నీది నువ్వా మాట్లాడేది అన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సీఎం రేవంత్ రెడ్డి లను విమర్శించే నైతికహక్కు లేదు అన్నారు.10 ఏళ్లుగా కాళోజి కళాక్షేత్రాన్ని ఎందుకు పూర్తి చేయలేదు అన్నారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వివిధ మండల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా నేడు 144 సెక్షన్ అమలు

**ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్**

**తొలి సమయం మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మరియు జిల్లా వ్యాప్తంగా నేడు 163 బి ఎన్ ఎస్ ఎస్ -2023 (144 సెక్షన్ ) అమలు నలుగురు కంటే ఎక్కువ మంది గుమ్మిగూడి ఉండరాదు. పోలీస్ చట్టం అతిక్రమించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ ప్రకటనలో తెలిపారు.

## గద్దెనెక్కేందుకు ఇష్టారీతిన హామీలు

**హిమాచల్ సర్కార్ తీరుపై కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్,నవంబర్20:** గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి రాష్ట్రాన్ని దివాలా తీయించిన హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ సర్కారుకు మరో భంగపాటు ఎదురైన సంగతి తెలిసిందే. ఓ విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సిన రూ.150 కోట్లను రికవరీ చేసేందుకు ఢిల్లీలోని హిమాచల్ భవన్ జప్తుకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ భవనాన్ని వేలం వేసి బకాయిలు తీర్చేసుకోవాలని సదరు కంపెనీకి సూచించిన విషయం విదితమే.ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. గద్దెనెక్కడం కోసం అడ్డగోలుగా గ్యారెంటీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# గిరిజనులపై కపటప్రేమతో బిఆర్ఎస్ ది డ్రామా ధర్నా

**గవర్నర్ వేటుకు గురి కాకుండా గిరిజన సామాజిక వర్గాల్లో కృత్రిమ బలనిరూపణ కోసమే మానుకోటలో మహాధర్నా..**

**మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, భూకబ్జాల గురించి మాట్లాడకుండా మానుకోటకు కేటీఆర్ రావొద్దు..**

**గత పది ఏళ్ల టిఆర్ఎస్ పాలన లో గిరిజన భూములను కార్యాలయాల కోసం లాక్కొని, ప్రభుత్వ భూములను మాత్రం మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కబ్జాలు పెట్టాడు.**

**ఎగిరిజనుల పక్షాన మాట్లాడే నైతిక హక్కు మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్ లకు లేదు..**

**గిరిజన బిడ్డ వార్డు కౌన్సిలర్ రవి నాయక్ ను హత్య పై నోరు విప్పని మాజీ ప్రజా ప్రతినిధులు**

**ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్. మానుకోట ఎంపీ బలరాం నాయక్.శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్**

మెడికల్ కాలేజీ కోసం గిరిజన భూములను బలవంతంగా లాక్కొని తిరగబడ్డ గిరిజన మహిళలను అర్ధరాత్రి అపరాత్రి అనకుండా పోలీస్ స్టేషన్లో బంధించి భూములను బలవంతగా టీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కున్నాది అన్నారు ,సంఘటనపై స్పందించిన వార్డ్ కౌన్సిలర్ రవి నాయక్ ను పట్ట పగలు హత్య గావించారన్నారు ,దుర్గటనకు స్పందించని మాజీ గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్, గిరిజన ఎంపీ మాలోత్ కవిత ఎమ్మెల్యే శంకర్ నాయక్ లది గిరిజనుల పై కపట ప్రేమ అన్నారు,వారికి గిరిజనుల గురించి మాట్లాడే నైతిక హక్కులేదు అని లిమానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్. మానుకోట ఎంపీ బలరాం నాయకులు నిప్పులు చెరిగారు ముగ్గురు బిఆర్ ఎస్ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన ప్రభుత్వ భూముల కబ్జాలను బట్ట బయలు చేసి రికవరీ చేస్తామని అన్నారు లి లి ప్రభుత్వ భూములనేమో.. శంకర్ నాయక్ కబ్జా పెట్టగా ప్రభత్వ కార్యాలయాలకోసం గిరిజన భూములకు ఎసరు పెట్టారన్నారు.. మానుకోటలో పట్ట పగలు గిరిజన కౌన్సిలర్ రవి నాయక్ హత్య పై మాట్లాడని టీఆర్ఎస్ బి ఆర్ ఎస్ కు మానుకోట గిరిజనుల్లో చోటు లేదు అన్నారులిలగచర్ల గిరిజన రైతుల అరెస్టులకు నిరసనగా టిఆర్ఎస్ ఆధ్వర్యంలో కేటీఆర్ నిర్వహిస్తున్నది కృత్రిమ ప్రేరేపిత ధర్నా అన్నారు.. గిరిజనులపై కపట ప్రేమ నటిస్తూ..లగచర్ల లో కలెక్టర్ పై దాడి కుట్రకేసునుండి తప్పించుకోవడానికి కె టీఆర్ వేసే ఎత్తుగడ లో భాగమే డ్రామా ధర్నా అన్నారు.

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ 20:** ప్రభుత్వాన్ని అస్థిరపరచడం కోసం లగచర్ల లో కలెక్టర్ పైకి గిరిజనులను ఉసికొలిపిన కేసుతో పాటు, ఈ ఫార్ముల, ఫోన్ ట్యాపింగ్ కేసులనుండి తప్పించుకోవడం కోసమే గిరిజన జిల్లా మానుకోటలో రాజకీయ కుట్రకు తెరలేపుతూ కెటీ ఆర్ తలపెట్టిన కృత్రిమ, ప్రేరేపితే డ్రామాధర్నాను గిరిజన బిడ్డలు మహిళలు అడ్డుకోవాలని డాక్టర్ రామచంద్రనాయక్ పిలుపునిచ్చారు... లగచర్ల గిరిజనుల తరపున మానుకోటలో టిఆర్ఎస్ మహా ధర్నాకు వస్తున్న టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకను తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్ లో.. ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడారు.. అధికారాన్ని కోల్పోయిన పది రోజుల నుండే కేటీఆర్ హరీష్ ఫ్రస్టేషన్ లో పడ్డారని అన్నారు.. 6 గ్యారంటీలను అమలు చేయాలంటూ మాట్లాడే టీఆర్ఎస్ దళితున్ని ముఖ్యమంత్రిని చేసిందా.. దళితులకు మూడెకరాల భూమి ఇచ్చిందా! తెలంగాణ రాష్ట్రం వస్తే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని ఓట్లు దండుకున్నారని అన్నారు అటువైపు ఒక్క అడుగైనా వేశారా అని ప్రశ్నించారు.. ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసారన్నారు. వాటికి వడ్డీలు కడుతూ.. ప్రభుత్వం పది నెలల్లోనే 18 వేల కోట్లు రైతు రుణమాఫీ రైతుల ఖాతాల్లో వేసామని అన్నారు.. 6 గ్యారంటీలు దాదాపుగా నాలుగు గ్యారెంటీలను పూర్తి చేసామన్నారు.. ఇచ్చిన హామీలను పరిపూర్తి చేయడం కోసం అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని అప్రతిష్ట పాలు చెయ్యాలని చూడడం అవివేకం అన్నారు.. కేటీఆర్ ను జైలుకు పంపించడాన్ని ఆపడం వాడబ్బా తరం కాదని ఫైర్ అయ్యారు.. బినామీ పేర్లతో సుమారు 300 కోట్ల



ప్రభుత్వ భూములను, కబ్జా పెట్టిన టిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధుల నుండి రికవరీ చేస్తామని అన్నారు.. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. హరితహారం పేరున 21 వేల కోట్లు లూటీ చేశారని ఎద్దేవా చేశారు.. మిషన్ భగీరథ మిషన్ కాకతీయ పేరున వేల కోట్లు దోచుకున్నారని అన్నారు.నేరెళ్లలోని దౌర్జన్యకాండ, సైదిరెడ్డి గుండాయిజం, ఖమ్మంలో రైతులకు బేడీలు ఇవన్నీ మరిచిపోయి.. రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు సృష్టిస్తున్నారని, అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా 40% కాస్మోటిక్స్ మెస్ చార్జీలు పెంచామన్నారు శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ.. మానుకోట రాళ్లకు మహిమ ఉన్నదని అన్నారు.. మీరు చేసే ధర్నాకు గిరిజన ప్రజలు కర్రు కాల్చి వార్తలు పెడతారన్నారు... ఈ కార్యక్రమంలో.. కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి కురవి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ అంబటి వీరభద్రం గౌడ్. యాదవ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్. మానుకోట మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ నాయక్. నెల్లికుదురు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చారి..కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఉద్యమాలతో మార్క్సిజం ను ముందుకు తీసుకెళ్తాము

**సిపిఎం మండల నూతన కార్యదర్శి గా ఆలేటి కిరణ్ ఎన్నిక**

**మండల మహాసభ జయప్రదంకు కృషి చేసిన వారందరికి కృతజ్ఞతలు**

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 20:** ప్రజా ఉద్యమాల ద్వారా మార్క్సిజం ను ముందుకు తీసుకెళ్తామని త్యాగాలతో మహనీయులు నిర్మించిన పార్టీ విస్తరణకు కృషి చేస్తామని సిపిఎం నూతనంగా ఎన్నికయినా మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ పేర్కొన్నారు.ఇల్లందు సిపిఎం కార్యాలయం ఏలూరి భవన్ లో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశం లో వారు మాట్లాడుతూ..పార్టీ మండల మహాసభ జయప్రదంకు కృషి చేసిన పార్టీ కార్యకర్తల కు కృతజ్ఞతలు తెలియ చేసారు. ఇదే స్ఫూర్తి తో డిసెంబర్ 20,21 తేదీల్లో ఇల్లందు లో జరిగే పార్టీ జిల్లా మహాసభలను అత్యంత ఉత్సహంతో నిర్వహిస్తామని అన్నారు. ఇల్లందు లో ఎందరో అమరులు త్యాగాలతో పార్టీ ని నిర్మిచ్చారని వారి స్ఫూర్తి తో పోరాటాలను రూపాకల్పన చేస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. కార్మికుల, వ్యవసాయ కూలీలు, బడుగు బలహీన, మైనారిటీ, గిరిజన, మహిళా, విద్యార్థి వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు తీర్మాణాలు చర్చించి అమోదించి ప్రజా ఉద్యమాలకు ఈ మహాసభలో రూపాకల్పన చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై క్షేత్ర స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పోరాటలకు ప్రజలను సన్నద్ధం చేస్తామని అన్నారు. అలాగే ఇల్లందు లో జరిగే పార్టీ జిల్లా మహాసభలకు బొగ్గుకు పుట్టినిల్లు అయినా ఇల్లందు (బొగ్గుట్ట )లో రెండు రోజులపాటు జరగనున్నాయని ఈ మహాసభలా జయప్రదంకు ఇల్లందు పుర ప్రముఖులు అందరు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో జిల్లా కమిటీ



సభ్యులు అబ్దుల్ నబి,తాళ్లూరి కృష్ణ,మన్నెం మోహన్ రావు,సుల్తానా,ఖాదర్,మాదారపు వెంకటేశ్వర్లు, లక్ష్మి,సంధ్య, రాము,సర్వన్ వెంకటమ్మ,మరియా,కొడెం బోస్ లు పాల్గొన్నారు. ఇల్లందు మండల 8వ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి గా ఆలేటి కిరణ్ ను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరితో పాటు కార్యదర్శి వర్గంగా అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, సుల్తానా లతో పాటు మరో 10 మందిని మండల కమిటీ సభ్యులుగా మహాసభలో ఎన్నిక చేసుకోవడం జరిగింది.కార్యదర్శి గా ఎన్నికైన ఆలేటి కిరణ్ ప్రస్తుతం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గా,జిల్లా సహాయ కార్యదర్శి గా బాధ్యతలు చూస్తున్నారు. విద్యార్థి,కార్మిక,కేవీపీస్ సంఘాల్లో సైతం పని చేసారు .కార్యదర్శి గా ఎన్నిక చేసినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తూ పార్టీ బలోపేతం కు కృషి చేస్తానని ఆలేటి కిరణ్ పేర్కొన్నారు.

## టిఆర్ఎస్ మహా ధర్నాకు పర్మిషన్ ఇవ్వాలని బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 20 :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కేటిఆర్ పాల్గొనే గురువారం తలపెట్టిన మహాధర్నా కు అనుమతి ఇవ్వాలని కోరుతూ మానుకోటలో రోడ్డుపై బైఠాయించి బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్.. మాజీ ఎంపీ మాలోత్ కవిత. మానుకోట మాజీ శాసనసభ్యులు శంకర నాయక్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నాగుల్ మీరా 22వ ఉర్సు ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**ఇల్లందు,సత్యనారాయణపురం నాగుల్ మీరా దర్గా షరీఫ్, ఉర్సు ఉత్సవాలు..**



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 20 :** కుల మతాలకు అతీతంగా ఈ ప్రాంత భక్తులే కాక రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు వస్తు రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించు నాగుల మీద దర్గా ఉర్సు ఉత్సవాల ప్రచార వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన దర్గా కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1972 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం రెండు రోజులపాటు నిర్వహించు ఈ ఉర్సు ఉత్సవాలకు రాష్ట్రంలో నలుమూలల నుంచి భక్తులు వచ్చి నాగుల్ మీరా దర్గాని సందర్శించి మొ క్కులు చెల్లించుకుంటారు. దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 30, డిసెంబర్ 1న జరుగు కార్యక్రమాలకు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.అని కమిటీ సభ్యులు పుట్ల శ్రీను,సలీం ఇమ్రాన్ లు తెలిపారు.

## మేము గిరిజనులకు అవకాశం ఇవ్వం

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 20:** మిషన్ భగీరథ కాంట్రాక్టర్ భాస్కర్ రెడ్డి గిరిజనుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని.. సేవాలాల్ యువసేన ఇల్లందు మండల అధ్యక్షుడు, జగన్నాధపురం పిసా చట్ట కమిటీ అధ్యక్షులు బానోత్ కుమార్ లు ఆరోపణ చేశారు.. వారి ప్రకారంగా.. భగీరథ కంపెనీలో తొగ్గూడెం గ్రామాల యువకు లకు అవకాశం ఇవ్వాలని కోరారు, అందుకు రెచ్చిపోయిన భాస్కర్ రెడ్డి. కంపెనీలో ఐదు నుంచి 600 అప్లికేషన్లు ఉన్నాయని అన్నారు. ఇప్పట్లో అలాంటి అవకాశాలే లేవని అన్నారు కానీ ఒక నెల ముందు నలుగురిని తీసుకున్నట్లుగా మా దగ్గర ఆధారాలు ఉన్నాయని అన్నారు. కానీ కాంట్రాక్టర్ భాస్కరరావు పరుషంగా మాట్లాడారు అన్నారు ఇప్పట్లో మేము ఎవరికి అవకాశం ఇవ్వడం లేదని ఆవేశంతో సమాధానం చెప్పారు ప్రత్యేకించి గిరిజనులను అసలే తీసుకోమని అన్నారని ఆరోపణలు చేశారు, కలెక్టర్కు గాని పిఓపి గానీ ఎవరికైనా చెప్పుకో ఏమి చేయలేవు అని తెగేసి అన్నారని అన్నారు. 1/70 చట్టం ప్రకారం గిరిజనేతరులకు ఎలా అవకాశం ఇస్తారని అన్నారు.. మా వెనుక మంత్రి గారు ఉన్నారని, నీకు దిక్కున్న చోటు చెప్పుకో అని కఠినంగా మాట్లాడారు అని అన్నారు, అలా దుర్భాషలాడుతూ ఆఫీసు నుండి బయటికి గెంటేసారని గిరిజన నిరుద్యోగులు ఆరోపించారు.



# ఆదర్శరైతు నూతన డివిజన్ కమిటీ ఎన్నిక

**అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి గా వెంకటరెడ్డి ,ఇంద్రారెడ్డి**





**తొలి సమయం,బయ్యారం నవంబర్ 20:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం పనిచేయడం కోసం మళ్లీ గ్రామాలలో ఆదర్శ రైతుల వ్యవస్థను చేపట్టాలని చర్చ మొదలు కావడంతో. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శ రైతులు వ్యవస్థను ఏర్పాటు చేసి రైతులకు సేవలు అందించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను 2014 సం ,,లో తొలగించింది.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్లి కొనసాగిస్తున్నట్లు సమాచారం అందడం జిల్లా ఆదర్శ రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించి , డివిజన్ ఆదర్శ రైతు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బయ్యారం మండలానికి చెందిన ఆదర్శ రైతు రాష్ట్ర నాయకులు గంద్రాతి బాస్కర్ రెడ్డి బుదవారం మీడియా కు తెలిపారు. డివిజన్ అద్యక్ష , ప్రధాన కార్యదర్శి గా ఏనుగు వెంకట్ రెడ్డి (మహబూబాబాద్), ఉపాధ్యక్షులుగా రూపురెడ్డి కళావతి (కల్వ), ప్రధాన కార్యదర్శి నాయిని ఇంద్రారెడ్డి (బయ్యారం), సహాయ కార్యదర్శి గా , పడకంటి వెంకటేశ్వర్లు (మేతురాజు పల్లి), కోశాధికారి వాంకుడోత్ సర్వం (తిమ్మంపేట), వీరుతోపాటు మిగతా కార్య కార్యవర్గ సభ్యులని ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు.

## గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పిటిషన్‌ను విచారించిన హైకోర్టు

**26వ తేదీకి కోర్టు వాయిదా**

**హైదరాబాద్,నవంబర్ 20:** గ్రూప్-1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

## కేబీఆర్ పార్కు వద్ద వాకింగ్ చేస్తున్నప్పుడు ఎందుకు అరెస్టు చేశారు..?

**ఉగ్రవాదిలా ఎందుకు అదుపులోకి తీసుకున్నారు..?**

**నరేందర్‌రెడ్డి అరెస్టుపై ప్రశ్నించిన హైకోర్టు**

**హైదరాబాద్, నవంబర్ 20** లగచర్ల ఘటనలో తనను అరెస్టు చేసి రిమాండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. రిమాండ్ ఆర్డర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు వాదనలు విని.. తీర్పును రిజర్వ్ చేసింది. నరేందర్‌రెడ్డి పాత్రపై నమోదు చేసిన వాంగ్మూలాలు ఇవ్వాలని పీపీని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా అరెస్టు తీరును తప్పుపట్టింది. కేబీఆర్ పార్క్ వద్ద వాకింగ్‌కు వెళ్లినప్పుడు ఎందుకు అరెస్టు చేశారు? మాజీ ఎమ్మెల్యేను ఓ ఉగ్రవాది మాదిరిగా ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించింది.

# ఏపీ ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఎప్పుడు మరిచిపోను

**గెలిచినా.. ఓడినా ఇక్కడే ఉంటా**

**ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నా**

**వైసీపీ పాలనలో రాష్ట్రం దివాళా**

**అప్పుల ఊబిలో తీసుకెళ్లిన జగన్**

**నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరిస్తూ వస్తున్నందుకు ధన్యవాదాలు**

**ఇప్పుడిప్పుడే రాష్ట్రం కుదుటపడుతుంది : ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**



**అమరావతి, నవంబర్ 20:** గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విజయాన్ని తాను ఎన్నడూ మరిచిపోనని, ఏపీ చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రజాతీర్పు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు కనిపించిందని తెలిపారు. "నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరించారు. అందరికంటే ఎక్కువ సార్లు నన్ను ప్రజలు సీఎం చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. జైలుకు కూడా పంపారు. బాంబు దాడి నుంచి శ్రీవారే నన్ను కాపాడారు. నేను ఏ తప్పూ చేయలేదు. సీఎం అయ్యాక రాష్ట్రాన్ని బాగు చేస్తారా.. చేయగలుగాతాము అనే నమ్మకం ఉందా అని పలువురు నన్ను అడిగారు. నేను పారిపోను.. పారిపోలేను. అధికారం ఉన్నా.. అధికారం లేకపోయినా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు కూడా ప్రజలు తీర్పు ఇచ్చి నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి తీరుతాను అని ప్రతిజ్ఞ చేసి ముందుకు వచ్చాను" అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాత్రికి రాత్రి ఏదీ జరిగిపోదన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్‌పైకి వెళ్లిందన్నారు. కీలక సమయంలో ప్రజలు ఘన విజయం అందించారని చెప్పారు. ఢిల్లీలో పరపతి పెరిగిందని.. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ.4వేలకు పెంచామని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో సీఎం సహాయనిధికి రూ.500 కోట్లు విరాళంగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు శాపాలుగా మారాయన్నారు. ఎంత తవ్వితే అన్ని తప్పులు బయటపడుతున్నాయన్నారు. వైసీపీ అప్పులతో ఏపీ వెంటిలేటర్‌పైకి వెళ్లిందని విమర్శించారు. వైసీపీ పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని.. అప్పులపై లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని అన్నారు. "వైసీపీ పాలనలో నా కుటుంబంపై ఆరోపణలు చేశారు. అధికారం కొత్త కాదు.. కేంద్ర రాజకీయాలు నాకు కొత్త కాదు. రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో సంక్షేమం మొదలుపెట్టాం. రూ.30 తో మొదలైన పెన్షన్... ఇప్పుడు రూ.4 వేలు చేశాం" అని అన్నారు. పేదల కోసం అనేక సంస్కరణలు, పథకాలు తీసుకొచ్చామని వెల్లడించారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత టీడీపీదే అని అన్నారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. టీడీపీ పాలనలో 120 సంక్షేమ పథకాలు ప్రారంభించామని తెలిపారు. ఏపీలో సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం తనకు ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 150 రోజులు పూర్తి అయ్యిందని.. 150 రోజుల్లో తమ ప్రభుత్వం చేసిన పనులు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతిక్షణం ప్రజల కోసమే పరితపిస్తా అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 101 అన్నా క్యాంటీన్‌లు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని సీఎం తెలిపారు. బెజవాడలో వరద సమయంలో రూ.500 కోట్ల విరాళాలు వచ్చాయని.. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు కూడా స్పందించారన్నారు. ఏపీలో బుక్ చేసుకున్న వారందరికీ గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను వేసింది కానీ.. చెత్త ఎత్తలేదని విమర్శించారు. ఏపీలో 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పెరుకుపోయిందని తెలిపారు. "మేం చెత్తపన్ను రద్దు చేశాం.. చెత్తను తీయిస్తున్నాం" అని తెలిపారు. అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని.. అయినా కూడా అమరావతికి పూర్వవైభవం తీసుకువస్తామని స్పష్టం చేశారు. పెట్టుబడులు ఆకర్షించడానికి చేయాల్సిన పనులు చేస్తున్నామన్నారు. వైసీపీ పాలనలో రోడ్లన్నీ గుంతలు పెట్టి వెళ్లారని మండిపడ్డారు. గ్రామాల్లో ఉండాలంటే ప్రజలకు కూడా విరక్తి పుట్టే పరిస్థితి వచ్చిందన్నారు. రోడ్ల గుంతలు పూడ్చుడానికి రూ.860 కోట్లు విడుదల చేశామన్నారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు తయారుచేస్తామని వెల్లడించారు. రోడ్ల నిర్మాణానికి వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తున్నామన్నారు. రూ.75 వేల కోట్లతో ఏపీలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని.. రూ.30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. అమరావతి రైల్వే లైన్‌కు కూడా కేంద్రం సహకరించిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించామని.. పరిశ్రమల కోసం 25 పాలసీలు తీసుకొచ్చామన్నారు. ఏపీలో రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఎన్‌టీపీసీ, జెన్‌కో జాయింట్ వెంచర్‌తో విశాఖలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారని.. రూ.65 వేల కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోందన్నారు. రిలయన్స్ బయోగ్యాస్‌తో రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. కరుడుగట్టిన నేరస్తులకు ఏపీలో స్థానం లేదన్నారు. ఆడబిడ్డల జోలికి వస్తే ఏం చేయాలో అది చేస్తామని.. ఆడబిడ్డల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వల్లే అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని.. నేరాలు చేస్తే తాట తీస్తామని, దోషులకు శిక్షల విషయంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# చిల్లరగా మాట్లాడుతున్న రేవంత్

**- సిఎం అన్న విసయం మరచి మాటలా**

**- అబద్దాలు,మోసాలతో అధికారంలోకి వచ్చారు - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**వరంగల్,నవంబర్20:** సీఎం అనే విషయాన్ని మరిచిపోయి రేవంత్ రెడ్డి చిల్లరగా, చీటర్‌గా మాట్లాడుతున్నారని విమర్శలు మాజీ మంత్రి,బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు చేశారు.తెలంగాణ కోసం రేవంత్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని దయాకర్ రావు ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో టిడిపి ఎమ్మెల్యేలందరం రాజీనామా చేస్తే... రేవంత్‌రెడ్డి తప్పించుకొని తిరిగారని ఆరోపించారు. రేవంత్ మినహా తామంతా టీడీపీలోనే ఉంటూ తెలంగాణ కోసం చంద్రబాబుపై పోరాటం చేశామని గుర్తు చేశారు. ప్రజా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. అబద్దాలు, మోసాలు, తప్పుడు ప్రమాణాలతో అధికారంలోకి వచ్చారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. హనుమకొండలోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దయాకర్ రావుతోపాటు బీఆర్ఎస్ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. కాళోజీ నారాయణరావు గురించి గొప్పలు చెప్పే రేవంత్ రెడ్డి ఏ రోజైనా కలిశారా, పరిచయం చేసుకున్నారా అని నిలదీశారు. ఉద్యమం కోసం అనేకసార్లు కాళోజీని కేసీఆర్ కలిశారని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే బాబ్లీ ప్రాజెక్టుపై టిడిపి ఎమ్మెల్యేలు అప్పట్లో పోరాడితే రేవంత్ రెడ్డి తప్పించుకుని వచ్చారని గుర్తు చేశారు. ఎర్రబెల్లి దయాకర్ రావు రాక్షసుడు అంటూ రేవంత్ మాట్లాడారని,ప్రజల కోసం, ప్రజల అవసరాల కోసం పోరాడే రాక్షసుడని కౌంటర్ ఇచ్చారు. ప్రజల కోసం దేనికైనా తెగిస్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో కేసీఆర్ తర్వాత వరుసగా ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి దయాకర్ అని అన్నారు. రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచి తరిమిస్తే రంగారెడ్డి జిల్లాలో పోటీ చేశారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, హరీష్, కేటీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. సంవత్సర కాలంలో మహిళల అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని దయాకర్ రావు డిమాండ్ చేశారు. మహిళలను కోటీశ్వరులను చేయడం పక్కన పెడితే రేవంత్ బంధువులు కోటీశ్వరులు అవుతున్నారని ఆరోపించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఏమి అమలు చేశారో చెప్పాలన్నారు. మహిళలకు 2500 నగదు, తులం బంగారం ఏమైందని అన్నారు. రేవంత్ రెడ్డి ఒక గంజాయి మొక్క అని దాన్ని పీకేయడానికి కాంగ్రెస్ నేతలు సిద్ధమవుతున్నారని కామెంట్ చేశారు. ప్రజా విజయోత్సవ సభకు ఎంతమంది మంత్రులు వచ్చారు అని దయాకర్ రావు గుర్తు చేశారు. సభకు మంత్రులతోపాటు స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి రాలేదని అన్నారు. కాంగ్రెస్ నేతలను రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఒక ల్యాండ్ మాఫియా అని మండిపడ్డారు. సోనియా గాంధీని బలిదేవత అన్న రేవంత్ ఇప్పుడు అమ్మ అంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ సభ ఒక వంచన సభ అని మాజీ స్పీకర్ మధుసూదనాచారి మండిపడ్డారు. నాలుగు లక్షల 25 వేల కోట్లు అప్పుచేసిన కేసీఆర్ వనరులు సృష్టించారని అన్నారు. రేవంత్ రెడ్డి 11 నెలల కాలంలో 85 వేల కోట్లు అప్పు చేశారని ఇలా అప్పు చేసి ఏ పథకాన్ని అమలు చేయకుండా చరిత్రలో మిగిలిపోతారని అన్నారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదన్నారు. వరంగల్ సభతో రేవంత్ రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైందని అన్నారు. రేవంత్ రెడ్డి అన్నట్టు కొడంగల్‌లో కాంగ్రెస్ నేతలను రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను అధికారులను ప్రజలు తొక్కుతున్నారని పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి అహంకారంతో వ్యవహరిస్తు న్నారని రాణి రుద్రమ, సమ్మక్క సారలమ్మ పౌరుషంతో మహిళలు తిరగబడతారని చెప్పారు. అల్లుడు కోసం ఫార్మసిటీ, అన్నదమ్ముల కోసం ఫోర్త్ సిటీ కట్టబెట్టారని రెడ్డి ఆరోపించారు. అదానితో కుమ్మక్కై వియ్యంకునికి ప్రాజెక్టులు కట్టబెడుతున్నారాన్నారు.

# స్టీల్ ప్లాంట్ కోసం ఏం చేశావు

**- పదేళ్లుగా ఎంపిగా అవినాశ్ చేసిందేమిటి**

**- సోషల్ మీడియా సైకోల భరతం పట్టాల్సిందే - పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్**



**కడప,నవంబర్20:** కడప స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైందని, పదేళ్లు స్థానిక ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డి కడప స్టీల్‌ప్లాంట్ కోసం ఏం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ప్రశ్నించారు.పదేళ్లు స్థానిక ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డి కడప స్టీల్‌ప్లాంట్ కోసం ఏం చేశారని నిలదీశారు. టెంకాయలు కొట్టి నిరసన తెలిపారు. బుధవారం కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి నాయకులను ఎన్నుకునే ముందు ఆలోచించుకోవాలని షర్మిల అన్నారు. గత ఐదేళ్లలో స్టీల్ ప్లాంట్ కోసం జగన్ చేసిందేమీ లేదన్నారు. కేవలం టెంకాయలు కొట్టే ఫ్యాక్టరీగానే గత పాలకులు తయారు చేశారన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైందని, చెల్లి పెళ్లి చేయాలి మళ్లీ మళ్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. పేద ప్రజల కోసం, కడప ప్రాంత అభివఅద్ధి కోసం వైఎస్సార్ చిత్తశుద్ధితో దీన్ని తీసుకొచ్చారని అన్నారు. 10 వేల ఎకరాల్లో రూ.20 వేల కోట్ల పెట్టుబడితో 20 మిలియన్ల టన్నుల సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలన్నది ఆయన ఆశయమని, దీని ద్వారా 25 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశముందని చెప్పారు. వైఎస్సార్ చనిపోయిన తర్వాత వచ్చిన నాయకులందరూ స్టీల్ ఎ÷-లాంట్ ఊసే లేకుండా చేశారని విమర్శించారు. సెయిల్ ద్వారానే ప్లాంట్ నిర్మించాలని విభజన హామీల్లో ఉందని గుర్తు చేశారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే నిర్మాణం జరిగి ఉండేదన్నారు. ఏపీ పట్ల బిజెంకి చిన్నచూపు ఉందని, ప్రత్యేక హోదాతో పాటు మిగిలిన హామీలను సైతం ఆపార్టీ తుంగలో తొక్కిందని షర్మిల ధ్వజమెత్తారు. కడప ప్రాంత అభివఅద్ధికి స్టీల్ ఎ÷-లాంట్ నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టకపోతే కాంగ్రెస్ పార్టీ ఉద్యమబాట పడుతుందని, అవసరమైతే నిరవధిక నిరాహార దీక్షకూ సిద్ధం అని షర్మిల అన్నారు. ఇకపోతే సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టేవారిని కఠినంగా శిక్షించాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తనతో పాటు వైఎస్ విజయమ్మ, సునీతపై పోస్టులు పెట్టించింది వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి అని పోలీసులు నిర్ధరణకు వచ్చారని.. అలాంటప్పుడు ఆయన్ను ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు. వైకాపా 'సోషల్ సైకో' వర్రా రవీందర్‌రెడ్డి కేసులో అవినాష్‌ను విచారించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101